కెరీర్ గైడెన్స్

ఇంజినీరింగ్
సెమిస్టర్ పరీక్షల్లో సక్సెస్ సూత్రం!

ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల నుంచి నాలుగో ఏడాది అభ్యర్థుల వరకూ అందరికీ రెండో సెమిస్టర్ పరీక్షలు త్వరలో జరగబోతున్నాయి. ఏం చదవాలి, ఎలా చదవాలి, ప్రిపరేషన్‌లో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, పరీక్షల్లో ఎంత రాయాలి.. తదితర విషయాలపై సరైన అవగాహన ఉంటే కష్టానికి తగిన ఫలితంగా మంచి మార్కులు పొందే వీలుంటుంది. ఇందుకోసం అర్థవంతంగా చదవడానికి, ఆశించిన మార్కులు సాధించడానికి ఉపయోగపడే సూచనలను నిపుణులు అందిస్తున్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు ఏడాదంతా పరీక్షలు రాస్తున్నట్లే కనిపిస్తుంది. ఒక సెమిస్టర్ కాగానే రెండో సెమిస్టర్ సిద్ధమైపోతుంది. నాలుగేళ్లూ ఇలా గడిచిపోతాయి. థియరీ సబ్జెక్టులకు గరిష్ఠంగా 100 మార్కులు. అందులో 25 మార్కులకు అంతర్గత పరీక్షలను కాలేజీలు, మిగిలిన 75 మార్కులకు సెమిస్టర్ పరీక్షలను విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తాయి. పరీక్షలకు తయారవడం ఎప్పుడూ ఒత్తిడితో కూడుకున్నదే. అయినా చిత్తశుద్ధితో కొన్ని మెలకువలను పాటిస్తే పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవచ్చు.

నాణ్యమైన నోట్స్ తొలిమెట్టు



నీలమేఘశ్యామ్ దేశాయ్
Career Dev.Cell
ACE ఇంజినీరింగ్ కళాశాల

సిలబస్ ఇంకా పూర్తికాలేదని నోట్స్ తయారీని నిర్లక్ష్యం చేస్తే బ్యాక్‌లాగ్స్ బారిన పడతారు. అధ్యాపకులు చెప్పిన పాఠాలకు జతగా అవసరమైన విషయసేకరణ చేసి నోట్స్ సమగ్రంగా సిద్ధం చేసుకోవాలి. సమయం తక్కువగా ఉన్నప్పుడు తరగతిలోని పాఠాల వేగాన్ని అందుకోవాలంటే ఇంటి దగ్గర రోజువారీ పద్ధతిలో చదవాలి. దాని వల్ల వెంట వెంటనే వచ్చే ఇంటర్నల్, ప్రాక్టికల్, సెమిస్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉండవచ్చు. క్లాస్ నోట్స్ కఠినంగా అనిపిస్తే అర్థమయ్యే సులువైన పదాలతో తిరగరాసుకోవాలి. కష్టమైన, అర్థంకాని పదాలతో ఉన్న నోట్స్‌ను బట్టీ పట్టడం మంచిది కాదు. కాలేజీకి వెళ్లని రోజుల్లో జరిగిన పాఠాలకు నోట్స్‌ను ప్రత్యేక శ్రద్ధతో రాసుకోవాలి.

ప్రతి సబ్జెక్టుకీ కొన్ని ప్రత్యేక పదాలు ఉంటాయి. సమాధానాల్లో వాటిని తప్పకుండా వినియోగించాలి. అందరూ తప్పనిసరిగా చదివే ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, హ్యూమన్ వాల్యూస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ వంటి సబ్జెక్టుల్లో ఎక్కువ మార్కులు సంపాదించాలంటే సరైన పదాల వాడుక అవసరం.

విద్యార్థులు తమ నోట్స్‌లను అధ్యాపకులకు ఇచ్చి పరిశీలించమని కోరాలి. అనుభవజ్ఞులైన లెక్చరర్ల దృష్టి నోట్స్ మీద పడితే దాని నాణ్యత పెరుగుతుంది. లోపాల సవరణ జరుగుతుంది. ఇంజినీరింగ్‌లోని అనువర్తన అంశాలకు ఇది తగిన విధానం.

సబ్జెక్టు బాగా అర్థం కావాలంటే రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు చదవాలి. నోట్స్ చదివేటప్పుడు పాఠ్యపుస్తకం దగ్గరే ఉండాలి. పాఠ్యపుస్తకాన్ని పరిశీలించాలి. అవసరమైన పాయింట్లు రాసుకోవాలి. సిలబస్ ప్రకారం నోట్స్‌ను సమీక్ష చేయాలి. ఇంజినీరింగ్‌లో ఇది చాలా ప్రధానం.

గత ప్రశ్నపత్రాల విశ్లేషణ

పరీక్షలకు కేవలం పాఠాలు చదివితే సరిపోదు. గతంలో జరిగిన మూడు లేదా అయిదు సంవత్సరాల పరీక్షల ప్రశ్నపత్రాలను విశ్లేషించాలి. అధ్యాయాలవారీగా ప్రశ్నల సరళిని పరిశీలించాలి. దీని వల్ల ఏయే అధ్యాయాలపై దృష్టి పెట్టాలో తెలుస్తుంది. ఆ ప్రశ్నలకు జవాబులు సిద్ధం చేసుకొని అధ్యాపకుల అభిప్రాయాన్ని తీసుకోవాలి. పరీక్షల నాటికి మొత్తం సిలబస్‌పై సంతృప్తికర స్థాయిలో తయారవ్వాలి. రోజువారీ రివిజన్ చేయాలి.

ఏ ప్రశ్నకు ఎంత సమాధానం?

సాధారణంగా కొన్ని ప్రశ్నలను రెండు లేదా మూడు మార్కులకు, మరికొన్నింటిని అయిదు లేదా పది మార్కులకు ఇస్తారు. వీటి జవాబుల పరిధి పట్ల స్పష్టత ఉండాలి. నిర్వచనాలు, మౌలిక సూత్రాల వంటివి రెండు లేదా మూడు మార్కులకు ఇస్తారు. మౌలికాంశాలపై వచ్చే ఈ ప్రశ్నలకు అయిదు లేదా ఆరు వాక్యాల్లో సమాధానాలు రాయాలి. అవీ స్థూలంగా, స్పష్టంగా ఉండాలి. సమయం వృథా చేయకూడదు. వ్యాసరూప ప్రశ్నలకు సమగ్రమైన జవాబులు తయారు చేసుకోవాలి. ఇవి సాధారణంగా నిర్వచనాలు, సిద్ధాంత నిరూపణలు, అనువర్తనాలపై ఆధారపడిన లెక్కల (న్యూమరికల్ ప్రాబ్లమ్స్)పై ఉంటాయి. వీటికీ సూటిగా చిన్న వాక్యాల్లో సమాధానాలు తయారు చేసుకోవాలి.

ఇంజినీరింగ్‌లో ఎందుకు ఎక్కువ ఫెయిల్?

ఇంటర్మీడియట్‌లో పాయింట్ల వారీగా జవాబులు రాయడానికి అలవాటు పడిన అభ్యర్థులు సెమిస్టర్ పద్ధతికి వెంటనే అలవాటు పడలేరు. పరీక్షలు వెంటనే వచ్చేసినట్లు ఉంటాయి. ప్రిపరేషన్‌కు సరిగా ప్లాన్ చేయరు. అనువర్తన కోణంలో వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో తడబడతారు. కొందరు పర్సంటేజీ పెంచుకుందాం అంటూ పరీక్షలను వాయిదా వేస్తారు. ఇంకొందరు ఇంజినీరింగ్ పరీక్ష విధానం పట్ల తగిన అవగాహన ఏర్పరచుకోరు. ఈ విధమైన లోపాల వల్ల సంప్రదాయం కోర్సులతో పోల్చినప్పుడు ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉంటోంది. వీటి పట్ల మొదటి నుంచి అప్రమత్తంగా ఉంటే బ్యాక్‌లాగ్‌లు లేకుండా మంచి మార్కులు సాధించుకోవచ్చు.సెమిస్టర్ గరిష్ఠంగా 750 మార్కులకు ఉంటే, అందులో ప్రాక్టికల్స్‌కి 150 లేదా 225 మార్కులు ఉంటాయి. సరిగా సిద్ధమైతే 20 నుంచి 30 శాతం మార్కులు వీటి నుంచే పొందవచ్చు.

పరీక్ష కేంద్రంలో...



* చివరి నిమిషం వరకు చదవద్దు. పరీక్ష రాసేటప్పుడు గుర్తురాదేమోననే అనవసర భయాలు వదిలేయాలి.
* పరీక్షా కేంద్రానికి పావుగంట ముందే చేరుకోవాలి. కాసేపైనా మౌనంగా ఉండటం మంచిది.
* పరీక్షకు చదువుతున్న స్నేహితులకు అంతరాయం కలిగించవద్దు. వాళ్ల సందేహాలు తీర్చమని కోరితే క్లుప్తంగా ముగించాలి.
* కేటాయించిన సీటుకు పది నిమిషాల ముందే చేరాలి. ప్రశాంతంగా ఉండాలి.
* పెన్ను, పెన్సిల్, క్యాలిక్యులేటర్ వంటి వాటిని ముందే సిద్ధం చేసుకోవాలి. ఇతరులను అడగడం, వారికి ఇవ్వడం సరైనది కాదు.
* ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదవాలి. సమాధానాలు తెలిసిన ప్రశ్నలను గుర్తించాలి. బాగా వచ్చిన ప్రశ్నలకు ముందు జవాబులు రాయాలి. తర్వాత మిగిలిన వాటని రాయాలి.
* వీలైనంత వరకు ఒక విభాగంలోని ప్రశ్నలకు ఒకే క్రమంలో జవాబులు రాయాలి.
* అవసరమైన చోట స్పష్టత కోసం బొమ్మలు వేయాలి.
* సమయం మిగుల్చుకొని అదనపు ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ప్రయత్నించాలి.
* చివరి పావుగంటలో అన్ని జవాబులు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి.
* పరీక్ష ముగిసిన తర్వాత అనవసర చర్చలు చేయవద్దు. ఒకవేళ తప్పులు దొర్లినట్లనిపించినా ఆందోళన పడాల్సిన పనిలేదు.

ఇవీ జాగ్రత్తలు!

* పరీక్షల సమయంలో నిద్ర, తిండి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వాలి.
* సాత్వికమైన, పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి.
* సినిమాలు, షికార్లు, మొబైల్ ఫోన్లు, అనవసర ముచ్చట్లు, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి.
* పరీక్ష కేంద్రాలకు మొబైల్ తీసుకెళ్లకపోవడం మంచిది.

సమయం సద్వినియోగం

ప్రతి వ్యాసరూప ప్రశ్నకు గరిష్ఠంగా 25 నుంచి 30 నిమిషాల సమయం ఉంటుంది. కానీ అంతకంటే తక్కువ సమయంలోనే జవాబు రాయడం ప్రాక్టీస్ చేయాలి. చివరి నిమిషం వరకూ రాయకూడదు. కొంత సమయాన్ని మిగుల్చుకొని అన్నీ చెక్ చేసుకోవాలి.

పరీక్షల్లో విజయం కోసం సమయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఆచరణయోగ్యమైన టైంటేబుల్ తయారు చేసుకోవాలి. రోజూ కనీసం రెండు సబ్జెక్టులు చదవడానికి ప్రణాళిక వేసుకోవాలి. దీని వల్ల ప్రతి సబ్జెక్టునీ వారంలో రెండుసార్లు చదవచ్చు. పునశ్చరణా జరుగుతుంది. ఇదే సమయంలో అసైన్‌మెంట్లు, రికార్డులు రాసే పని కూడా ఉంటుంది. వీటికి సమయాన్ని అదనంగా కేటాయించాలి. కాలేజీలో విరామ సమయాల్లో పూర్తి చేయడానికి ప్రయత్నించాలి.

మరిన్ని

ఆన్‌లైన్ ఎంసెట్..అభ్యాసం చేస్తే సులువే! బైపీసీ, ఎంపీసీ గ్రూపులతో ఇంటర్ పరీక్షలు రాసినవారు వృత్తివిద్యాకోర్సుల్లో

అరుదైన కోర్సులుమెరుగైన కొలువులు! టెక్నాలజీలో కొత్త కొత్త ఆవిష్కరణలతో పరిశ్రమల అవసరాలు రోజురోజుకీ

ఇంటర్‌తో చేరి..పీజీతో బయటికి! ఇంజినీరింగ్, మెడిసిన్.. ఇంతకంటే వేరే చదువులు లేవా? ఐఐటీలు, ఐఐఎంలూ అందరికీ అందే పరిస్థితి లేదు కదా!

పొరపాట్ల సవరణ పదేపదే పునశ్చరణ జేఈఈ మెయిన్స్... దాదాపు 12 లక్షలమంది రాసే ఇంజినీరింగ్ ప్రవేశపరీక్ష! ఏప్రిల్ 8న ఆఫ్‌లైన్‌లోనూ,

నైపుణ్యాల ప్రత్యేక శిక్షణకు ఎంఎస్ఐటీ! ఇంజినీరింగ్ పూర్తిచేసిన ఏ బ్రాంచి విద్యార్థులైనా ఐటీ రంగంలో

గగన వీధిలో ఘన సారథి! నలుగురు నడిచేదారి నాకొద్దని.. ప్రత్యేకతను కోరుకుంటూ కలల ఆకాశంలో విహరించే వారికి విలువైన

కామర్స్‌లో అర్హత ఖాయం! అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత సాధించేందుకు, పరిశోధన రంగంలో ప్రవేశించేందుకు తెలుగు రాష్ట్రాల

కళాకారులకు ఓ కోర్సు! థియేటర్ ఆర్ట్స్‌లో అనుభవం ఉన్న కళాకారులు వారి అభిరుచి మేరకు మూడేళ్ల డిప్లొమా కోర్సు చేయడానికి

సీటు పట్టేద్దాం... నీట్‌గా! ఎంబీబీఎస్/ బీడీఎస్ చేయాలనుకునే ప్రతి విద్యార్థికీ ముఖ్యమైన పరీక్ష నీట్. ఇది మే 6న జరుగుతుంది. ఈ ఏడాది

మెయిన్‌కు... మెరుగులు! జాతీయస్థాయిలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ ప్రవేశపరీక్ష... జేఈఈ మెయిన్. దీనిలో ప్రశ్నలన్నీ విద్యార్థి

ఉత్తమ విద్య.. ఉన్నత బోధన! ప్రతిభావంతులైన బోధనా సిబ్బంది, పరిపూర్ణ సౌకర్యాలు, పారదర్శక ఎంపిక.. ఇవీ కేంద్రీయ విద్యాలయాల ప్రత్యేకతలు.

కెరియర్‌లో దూసుకెళదాం! చదువుల్లో చాలా మార్కులు వచ్చాయి.. చాలదు! టెక్నికల్‌గా టాప్ లేపేస్తానంటారా.. పర్వాలేదు!

నవోదయల్లో తొమ్మిదిలోకి ఎంట్రీ ఉత్తమ పాఠశాల విద్యను ఉచితంగా అందించే విద్యాలయాలుగా జవహర్ నవోదయలు.......

నాణ్యమైన ఫార్మా కోర్సులకు నైపర్ సైన్స్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో అంతే స్పీడుతో కొత్త కొత్త వ్యాధులూ పుట్టుకొస్తున్నాయి. వాటి

భారీ భర్తీలో పోటీ రద్దీ! దాదాపు లక్ష పోస్టుల భర్తీ. కోటి మందికిపైగా పోటీ. ప్రపంచంలోనే అతి పెద్ద నియామక ప్రక్రియగా భావిస్తున్న ఈ

చక్కని భవితకు సైన్స్ భళా! శాస్త్రవేత్తలుగా, అధ్యాపకులుగా ఎదగాలనుకుంటున్నారా? అయితే కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక

లెక్కలంటే.. మక్కువుంటే! గణితం అనగానే కొంతమంది గడ గడ వణికిపోతే... ఇంకొందరు టక టకా స్టెప్పులేసుకుంటూ వెళ్లిపోతారు. ఇది ఒక

ఏఎన్‌యూ పీజీ కోర్సులు పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ, పీజీ డిప్లొమా, సర్టిఫికెట్ విభాగాల్లో 50 కోర్సుల్లో ప్రవేశానికి ఆచార్య నాగార్జున

హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసుకున్న, ప్రస్తుతం ఆఖరి సంవత్సరం కోర్సు చదువుతున్న

పిలుస్తున్నాయి... గురుకులాలు మంచి చదువులు... మెరుగైన బోధన... రుచికరమైన భోజనం... ఆటలతోపాటు పోటీ పరీక్షలకు శిక్షణ... ఇంటిని

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో కోరుకున్న కోర్సు ఇంటర్ తర్వాత మనకు ఇష్టమైన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కోరుకున్న

పరీక్ష తర్వాత పోల్ ఎక్కితే లైన్‌క్లియర్! ఐటీఐ లేదా ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసుకున్న అభ్యర్థుల కోసం భారీ

పరిశోధనలో ఐఐఎస్సీ ప్రత్యేక సైన్స్ డిగ్రీ సైన్స్ రంగం రోజు రోజుకీ అభివృద్ధి చెందుతోంది. కొత్త కొత్త ఆవిష్కరణలు

కెరియర్‌ను... మలుపుతిప్పే మెంటర్‌షిప్ కొండంత సిలబస్, పరీక్షలూ, అసైన్‌మెంట్లూ చూసి.. తగని కోర్సు

ప్రతిభావంతులకు పీఎం ఫెలోషిప్‌లు ఎంతో గొప్ప అనుకునే మన ఐఐటీలు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఎక్కడో ఉంటున్నాయి. ఎందరో మేధావులు

ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ వైద్యవిద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పి నిపుణులైన వైద్యులను దేశానికి అందించే

ఇక్కడ ఈసీఈ ప్రత్యేకం! ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) పూర్తిచేస్తే ఎలాంటి ఉద్యోగావకాశాలు ఉంటాయో

రా రమ్మంటున్నాయ్... రైల్వే ఉద్యోగాలు! దేశవ్యాప్తంగా 62,907 గ్రూప్-డి పోస్టుల్లో చేరే అద్భుత అవకాశాన్ని భారతీయ

ఒకే పరీక్షతో బ్యాంక్ ఉద్యోగం మూడు సబ్జెక్టులు.. దాదాపు మూడు నెలల సమయం.. ఒకే రాత పరీక్ష. సాధారణ డిగ్రీ అర్హతతో బ్యాంక్

విషయ వ్యక్తీకరణకు విలువైన మార్గం! సివిల్స్, గ్రూప్స్, ఎస్ఐ తదితర పరీక్షల్లో కొన్ని ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో అభ్యర్థి

సన్నద్ధత ఒకటే! తెలంగాణ రాష్ట్రంలోని డీఈడీ, బీఈడీ అర్హత గల నిరుద్యోగ అభ్యర్థులకు శుభవార్త! హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

నాణ్యమైన న్యాయవిద్యకు క్లాట్! ప్రభుత్వరంగ సంస్థల్లో న్యాయవిద్య సంబంధిత ఉద్యోగాలు పెరుగుతున్నాయి. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్....

ఎంబీఏకు మ్యాట్ మార్గం! ఎంబీఏలో చేరదల్చినవారు రాసే జాతీయస్థాయి పరీక్షల్లో 'మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్' ఒకటి. ఆలిండియా

అడ్వాన్స్‌డ్‌గా.. ఆన్‌లైన్‌లో! బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించే పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్

అవుదామా.. అకౌంట్స్ ఆఫీసర్! కామర్స్ అభ్యర్థులు డైరెక్ట్‌గా ఆఫీసర్ ఉద్యోగాన్ని సంపాదించుకునే అవకాశం వచ్చింది. కేవలం రాత పరీక్ష మార్కుల

ఇంజనీర్ కొలువుకు ఇలా సిద్ధమవుదాం! తెలంగాణ ట్రాన్స్‌కోలో అసిస్టెంట్ ఇంజనీర్, సబ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి

ఉత్తమ విద్య.. ఉన్నతస్థాయి ఉద్యోగం! రక్షణ దళాల్లో ఉద్యోగం అంటే అందరిలో ఒక రకమైన గౌరవం, చిన్నపాటి ఆరాధన కనిపిస్తాయి. ఆర్మీ, నేవీ, ఎర్‌ఫోర్స్ ఈ

అతిపెద్ద బ్యాంకులో కోరుకున్న కొలువు! స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి దాదాపు రెండు సంవత్సరాల తర్వాత

ఒక ప్రిపరేషన్.. రెండు పరీక్షలు! సాధారణ డిగ్రీతో 950 ఆఫీసర్ ఉద్యోగాలకు పోటీపడే మంచి అవకాశం వచ్చింది. ఒక ప్రిపరేషన్ పట్టుదలతో

సరిగా సంధిస్తే విజయమే! అన్ని అర్హతలు, అద్భుత పర్సంటేజీలు ఉన్నాయి. అలా అప్లై చేస్తే ఇలా జాబ్ అనుకున్న నితిన్‌కు అన్ని చోట్లా నో

నేరుగా ఆర్కిటెక్చర్‌లోకి..నాటా నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్ (నాటా) ప్రవేశ ప్రకటన వెలువడింది. ఆర్కిటెక్చర్‌ను కెరియర్‌గా....

పీజీ డిప్లొమా సహా పీవో ఉద్యోగం! బ్యాంకింగ్ రంగంలో ప్రధానమైన పీజీ డిప్లొమాతోపాటు ఉన్నతమైన ఉద్యోగాన్ని కూడా అందించే ప్రకటన సిండికేట్

ఫోరెన్సిక్ కొలువుకి క్లూ! ఆ వీడియోలో ఉన్నది నేను కాదు... అది ప్రతిపక్షాల కుట్ర! ఆ మాటలు నావి కాదు.. గిట్టని వాళ్లు పుట్టించారు!

ఆతిథ్యరంగంలోకి తొలిఅడుగు! ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు పర్యటకరంగం ఒక పెద్ద ఆదాయ వనరుగా మారింది. మన దేశంలో

సైన్స్ కోర్సుల్లో శాస్త్రవేత్తలే అధ్యాపకులు! మౌలిక సైన్స్ కోర్సులను ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో అభ్యసించటానికి వీలు

పట్టుకో... కొత్త ట్రెండ్! కొత్త సంవత్సరం.. సరికొత్త ఉత్సాహం! కొత్త ఆశలు.. సరికొత్త లక్ష్యాలు! వాటిని సాధించడానికి... సోషల్ మీడియాలో

ప్రత్యేక కొలువులు పట్టేద్దాం! యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పెషలిస్ట్ ఆఫీసర్ కేటగిరీలో 50 ఫారెక్స్ ఆఫీసర్స్ స్కేల్-2, 50 ఇంటిగ్రేటెడ్ ట్రెజరీ

ఉద్యోగాల తీరు మార్చేస్తోంది మరమేధ! ఐఫోన్‌లో మీకొచ్చిన కాల్ వివరాలను అప్పుడప్పుడు ఓ అందమైన వాయిస్

ఇంటర్‌తో ఇండియన్ కోస్ట్ గార్డులో నావిక్ నావిక్ (జనరల్ డ్యూటీ) పోస్టుల భర్తీకి ఇండియన్ కోస్ట్ గార్డు ప్రకటన విడుదల

రాయబోతే గుర్తే రాదు! అంతా చదివేశా డాడీ... ఎగ్జామ్స్ సూపర్ రాసేస్తా! కోతలు కోసిన కిరణ్‌కి యావరేజ్ మార్కులే వచ్చాయి. బాగా చదివా

కోరుకున్న కొలువు కాస్తలో చేజారిందా? ఒక్క మార్కు కూడా రానప్పుడు ఎక్కువ బాధపడం కానీ, పాస్ అవ్వడానికి ఒక్క

ప్రిపరేషన్‌కీ ఉందో పద్ధతి! ఇలాంటి వారికి తగిన పరిష్కారం కావాలంటే సమస్యల మూలాలను తెలుసుకోవాలి. ఎప్పుడు చదవాలి? ఎలా

గ్రూప్స్ ఇంటర్వ్యూలకు.. పంచసూత్ర తెలుగు రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల మౌఖిక పరీక్షలు త్వరలోనే జరగ బోతున్నాయి. .

ప్రిలిమ్స్ పరీక్షకు కౌంట్‌డౌన్ మొదలు దాదాపు ఆరునెలల సమయం. ఆలోచిస్తే చాలా టైమ్ ఉన్నట్లనిపిస్తుంది. కానీ సివిల్స్ ప్రిలిమ్స్‌లాంటి పరీక్ష ప్రిపరేషన్‌కు

దూసుకెళ్లే మిలెనియల్స్! తాను చేసిన పొరపాటుపై ఆన్సర్ రాయడానికి ఆపసోపాలు పడుతున్నాడు తరుణ్. ఏం రాస్తే ఏం

అద్భుత అవకాశాలు! కలెక్షన్ల రికార్డులు సృష్టించిన బాహుబలి సినిమాలో మదపుటేనుగును కట్టడి చేయడానికి కథానాయకుడు పెద్ద రథాన్ని

సీఎంఏలో దూసుకుపోదాం! సైన్స్ విభాగంలోని ప్రొఫెషనల్ కోర్సులతో సమానంగా ఆదరణ ఉన్న సీఎంఏ పరీక్షలు వచ్చే వారం

మౌలికాంశాలు మరవొద్దు! సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు మరో మంచి అవకాశం వచ్చింది. గ్రామీణ తాగునీటి సరఫరా,

అరకొర చాలదు.. అదరగొట్టాలి! 'ప్రీమియర్‌షోకి వెళదాం మామా! ఏ.. లేదు పబ్‌కి పోదాం.. అరె వద్దు పార్టీకే సై... మ్యూజికల్ నైట్

google పిలుస్తోంది! 'గూగుల్‌లో జాబ్ కొట్టాలిరా... అదే నా టార్గెట్!' తరచూ క్యాంపస్‌ల్లో వినిపించే మాట ఇది. ఇప్పుడా అవకాశం మరింత

'క్యాట్ వాక్' కాదు కష్టమూ లేదు! ప్రతిష్ఠాత్మకమైన ఐఐఎంలలో ప్రవేశానికి వీలుకల్పించే కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) ఇటీవలే జరిగింది. .

కాస్త ఎక్స్‌ట్రాలు చేయండి..! 'ఈసారి క్యాంపస్ ఇంటర్వ్యూలో నీకే జాబ్! నీక్కాకపోతే ఇంకెవరికి వస్తుంది ..!' - స్నేహితులు అలా అంటుంటే

జిల్లా వార్తలు ఏ జిల్లా

వారెవ్వా!	చదువు	సుఖీభవ
ఈ-నాడు	మకరందం	రయ్.. రయ్
సిరి	విజేత	ఈ తరం
హాయ్!	ఆహా	హాయ్ బుజ్జీ
స్థిరాస్తి	దేవతార్చన	రుచులు

ఈనాడు సినిమా
ఈనాడు ఛాంపియన్స్
ఈనాడు ఆదివారం

దేవతార్చన



త్రికోటేశ్వర స్వామి
పరమేశ్వరుడు జ్ఞానోపదేశం ఇచ్చిన పవిత్ర పుణ్యక్షేత్రమే కోటప్పకొండ. సృష్టికర్త బ్రహ్మదేవునికే జ్ఞానోపదేశం ఇచ్చిన ప్రదేశంగా యుగయుగాల నుంచి

రుచులు

మిరియాల అన్నం
కావల్సినవి: పొడిపొడిగా ఉడికించిన అన్నం - కప్పు, సెనగపప్పు -

సేమ్యా టిక్కి
కావలసినవి సేమ్యా: అరకప్పు, బంగాళాదుంపలు: 2, క్యారెట్:

© 1999- 2018 Ushodaya Enterprises Pvt.Ltd,All rights reserved.
Designed & Developed by Eenadu WebHouse
For Digital Marketing enquiries Contact : 9000180611, 040 - 23318181 eMail :marketing @eenadu.net
Best Viewed In Latest Browsers
Contents of eenadu.net are copyright protected.Copy and/or reproduction and/or re-use of contents or any part thereof, without consent of UEPL is illegal.Such persons will be prosecuted.